
## శ్రీవారికి వెండి గంగాళం విరాళం





**తిరుమల/పెన్ పవర్/నవంబర్ 4**

హైదరాబాద్ కు చెందిన జక్కారెడ్డి శ్రీనివాసులు రెడ్డి అనే భక్తుడు తిరుమల శ్రీవారికి మంగళవారం ఉదయం రూ.30 లక్షలు విలువైన 22 కేజీల వెండి గంగాళాన్ని విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ముందు ఆలయ అధికారులకు గంగాళాన్ని అందజేశారు.

## బస్సు ప్రమాదంలో మృతి చెందిన విద్యుత్ ఉద్యోగి కుటుంబానికి ఆర్థికసాయం



**పలమనేరు,పెన్ పవర్, నవంబరు 04**

గత నెల 13వ తేదీ చలో విజయవాడ ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తూ బస్సు ప్రమాదంలో మృతి చెందిన పుంగనూరు డివిజన్, గంగవరం మండలం లోని పత్తికొండ పంచాయతీ జూనియర్ లైన్ మ్యాన్ చరణ్ కుమార్ కుటుంబానికి చిత్తూరు జిల్లా జె.ఎల్.ఎమ్ అధ్యక్షులు సంజీవ్ నాయక్ చేతుల మీద ఆర్థిక సాయం అందించారు. ఈసందర్భంగా సంజీవ్ నాయక్ మాట్లాడుతూ.. సహచర ఉద్యోగి, మిత్రుడు చరణ్ కుమార్ మృతి ఆయన కుటుంబానికి తీరని లోటన్నారు.ఈసందర్భంగా చరణ్ ఇంటికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగిందన్నారు.అలాగే అందరి సహకారంతో ఆయన కుటుంబానికి బరోసాగా 56వేల రూపాయలు ఇస్తూ, ఎల్లప్పుడూ జె.ఎల్.ఎమ్ లు అందరూ అండగా ఉంటామని చెప్పారు. ఆ కుటుంబానికి పరోక్షంగా సహాయం చేసిన సహచరులకు మరియు మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కావలి విశ్వదయ స్కూల్‌లో ఎంఈఓ ఆకస్మిక తనిఖీ...

### టెన్త్ విద్యార్థుల సన్నద్ధతపై సిబ్బందికి దిశానిర్దేశం.. -ఎంఈఓ గోవిందయ్య...





**కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 4**

కావలి విశ్వదయ బాలికల ఉన్నత పాఠశాలను కావలి మండల విద్యాశాఖాధికారి బి.గోవిందయ్య మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థుల సన్నద్ధత, సిలబస్ పూర్తిచేయడం, పరీక్షలకు సిద్ధం చేసే విధానం వంటి అంశాలపై ఆయన దృష్టి సారించారు. ఎంఈఓ గోవిందయ్య ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టెన్త్ క్లాస్‌కు సంబంధించిన సిలబస్ పురోగతి , విద్యార్థుల ప్రిపరేషన్ వ్యూహాలు గురించి క్షుణ్ణంగా చర్చించారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా చూడటానికి ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన అదనపు శ్రద్ధ, బోధనా పద్ధతులపై విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారు.నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశం అనంతరం ఆయన మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యంగా, రుచికరంగా ఉండేలా చూడాలని, ఎక్కడా ఏ విధమైన అసౌకర్యాలు లేకుండా పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని ఎంఈఓ గోవిందయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీ ద్వారా పాఠశాలలో విద్యా ప్రమాణాలను, వసతులను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# మోంథా వరద బాధితులకు డాక్టర్ బారికి చంద్రశేఖర్ దంపతుల చేయూత








**శ్రీ కాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 4 :**

శ్రీకాళహస్తి ఎస్సీ కాలనీ వాసులను ఆకస్మిక వాతావరణ ద్వారా మోంథా వరద తాకిడికి చితికిపోయిన నిరుపేద కుటుంబకులకు దుప్పట్లు పంపిణీ చేసిన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు డాక్టర్ బారికి చంద్రశేఖర్ చారిటబుల్ ట్రస్ట్. గతంలో 2018 అక్టోబర్ కేరళ చెంగనూరు వరద బాధితులకు 2018 సెప్టెంబర్ శ్రీకాకుళం సింగరాయ గూడెం నిరుపేద తిత్లీ వరద బాధితులకు, 2019 కరోనా లాక్డౌన్ సమయంలో ఎమ్మిగనూరు నిరుపేదలకు నిరుపేదలకు, 2024 విజయవాడ వరద బాధితులకు నేడు మోంథా వరద బాధితులకు శ్రీకాళహస్తి ఎస్సీ. ఎస్టి కాలనీవాసులకు పలు విధాలుగా తమకు తోచిన అందుబాటులో ఉన్న నిత్యవసర సరుకులు లేదా బట్టలు లేదా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా మోంథా వరద కారణంగా శ్రీకాళహస్తి పట్టణంలోని ఈశ్వరయ్య యానాది కాలనీలో వరదబాధితులకు 50 కుటుంబాలకు చలి కాలం కారణంగా దుప్పట్లు పంపిణీ. ఈ కార్యక్రమమునకు తిరుపతి వే ఫౌండేషన్ పైడి అంకయ్య, డయాగ్నస్టిక్ సెంటర్ డాక్టర్ థామస్ సహకారం మరువలేనిది. వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి ప్రజాసంఘాల నాయకులు జనామాలు గురవయ్య కేదారి రాధాకృష్ణ, రొడ్డ గోపి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చార్వేలా మునురాజా తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బారికి చంద్రశేఖర్ దంపతులు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.









**తిరుపతి/పెన్ పవర్ /నవంబర్ 4**

తుడా అధ్వర్యంలో తిరుపతి నియోయకవర్గ పరిధి ఆటో నగర్ లో తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తుడా చైర్మన్, తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముందుగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధితులుగా స్థానిక తిరుపతి నియోయకవర్గ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ , తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సీ మునికృష్ణ శంకుస్థాపనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన తుడా చైర్మన్, తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు,స్థానిక యువత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుడా అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు,స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు,ఆటోనగర్ సొసైటీ పాలకమండలి సభ్యులు,స్థానికులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముఖి సంబరాలు





**కావలి పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 4**

కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల నందు కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన కావలి పట్టణ మరియు మండల చెకుముఖి టాలెంట్ టెస్ట్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కావలి ఉప విద్యాశాఖ అధికారి ఎం. హరిప్రసాద్, కావలి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ. రవికుమార్ డాక్టర్ శ్రీరామ్. మనోహర్ బాబు, డాక్టర్ విజయభాస్కర్ చెకుముకి టాలెంట్ టెస్ట్ క్వశ్చన్ పేపర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలను విడనాడి శాస్త్రీయ దృక్పదమును అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, డాక్టర్ శ్రీరామ్. మనోహర్ బాబు, డాక్టర్ విజయభాస్కర్లు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ మరియు పరిసర ప్రాంతాల విద్యాసంస్థలన్నింటిలోని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, సీజనల్ వ్యాధులు- వాటి నివారణలు, మూఢనమ్మకాలు వంటి అనేక అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించడం, సైన్స్ వారోత్సవాల్లో అనేక పోటీలు ఏర్పాటు చేసి జాతీయ సైన్స్ దినోత్సవ నాడు విజేతలకు బహుమతి ప్రధానం చేస్తూ విద్యార్థులు ప్రజలలో చైతన్యం తీసుకొని వస్తున్నారని తెలియజేశారు. కావున ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా ప్రశ్నించడం ద్వారా శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ టాలెంట్ టెస్టులో మొత్తం 26 స్కూల్స్ పాల్గొనగా కావలి టౌన్ ప్రభుత్వ స్కూల్స్ విభాగంలో 4% వార్డ్ మున్సిపల్ హైస్కూల్, ముసునూరు జిల్లా పరిషత్ హైస్కూల్, 8% వార్డ్ మున్సిపల్ హైస్కూల్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను గెలుపొందగా,. కావలి పట్టణ ప్రైవేట్ స్కూల్స్ విభాగంలో నలంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, వెంగలరావు నగర్, జయవుష ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాలు గెలుపొందగా, పబ్లిక్ స్కూల్, హైస్కూల్ రెండూ తృతీయ స్థానాలు గెలుపొందడం జరిగింది. అదేవిధంగా కావలి రూరల్ మండల విభాగంలో సర్వయపాలెం జిల్లాపరిషత్ హైస్కూల్, రుద్రకోట జిల్లాపరిషత్ హైస్కూల్, గౌరవరం జిల్లాపరిషత్ హైస్కూల్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు గెలుపొందాయని అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## ప్రభాకర్ నాయుడు ను పరామర్శించిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు.



**కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 4**

ప్రముఖ వైద్య నిపుణులు, మాజీ మునిసిపల్ చైర్మన్, డాక్టర్ ప్రభాకర్ నాయుడు గత రెండు నెలల నుండి అనారోగ్యంతో హైదరాబాద్ లో వైద్యం పొంది సంపూర్ణ ఆరోగ్యంతో కావలికీ విచ్చేసిన సందర్భముగా మంగళవారం వివిధ స్వచ్చంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. బాష ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రేమపూర్వకముగ ఆత్మీయంగ కలుసుకొని ఆరోగ్య విషయం,మరియు యోగ క్షేమములగురించి విచారించి,సంతోషం, సంతృప్తి వ్యక్తపరచడమైనది. ఈ సందర్భంగా బాష మాట్లాడుతూ డాక్టర్ మా స్వచ్ఛంద సంస్థలకు వైద్యసహాయంతోపాటు అన్ని విషయాలలో అన్ని విధముల సహాయ సహకారములు, సూచనలు అందిస్తున్నారని డాక్టర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఉండాలని, హృదయ పూర్వముగ కోరుకుంటు, ధన్యవాదములు, తెలుపు తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీకోసం సేవా సంస్థ రాయపాటి దిలీప్ కుమార్, రత్నమ్మ ఫౌండేషన్ ప్రసాద్ రావు, వాయిస్ అఫ్ ముస్లిం మైనారిటీ, మొఘల్ సలీం బేగ్, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్. మధుసూదన్ రావు హ్యాపీ సేవా సంస్థ, ఘనిబాష, టైం టు హెల్ప్ రమేష్, జాగో జమీర్,ఘంటశాల రామచంద్రయ్య, బాబ్జి, పూల చానా, తదితరులు పాల్గొన్నారు.

## ముసలిమడుగు పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**పలమనేరు,పెన్ పవర్, నవంబరు 04**

ముసలిమడుగు పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పలమనేరు మండల పరిధిలోని ముసలిమడుగును ఆయన స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టాలని అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కార్తీక మాసం సందర్భంగా ఈప్రాంతానికి ప్రజలు మరింతగా వస్తారని, ఇక్కడే వనమహోత్సవాల కార్యక్రమాలను నిర్వహించడానికి తగిన ఏర్పాట్లను త్వరితగతిన పనులు చేపట్టాలన్నారు. ఏనుగులను ప్రధాన వేదికకు సురక్షితమైన దూరంలో,మహావత్‌లు మరియు వెటర్నరీ సిబ్బంది పర్యవేక్షణలో ఉంచాలని ఆదేశించారు. ఏనుగుల ప్రాంతం చుట్టూ పరిశుభ్రత, బ్యారికేడింగ్ వంటి ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సుబ్బరాజు, పలమనేరుఅడిషనల్ డీఎఫ్ఓ డివిజన్ నారాయణ,ఆర్డీవో భవాని తదితరులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రకు కూడా తప్పని కష్టాలు..

### వర్షపు నీరు నిండి చెరువు లాగా తలపిస్తున్న కొత్త కన్నలి స్మశాన వాటిక

### స్మశాన వాటికను బాగు చేయించాలంటూ గ్రామస్తులు ఆవేదన







**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 4**

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి పంచాయతీ కొత్త కన్నలి గ్రామ సమీపంలోని స్మశాన వాటిక వర్షపు నీరు చేరి చెరువు లాగా మారింది. దీంతో ఎవరైనా మరణిస్తే ఇక్కడ అంతిమయాత్ర చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రతికినన్నాళ్లు కష్టాలు తప్ప లేదంటే మరణించిన తర్వాత కూడా భౌతికకాయాన్ని పూడ్చడానికి కష్టాలు తప్పడం లేదంటూ గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఈ స్మశానం రోడ్డుకి కింద ఉండడంతో వర్షం వస్తే మొత్తం నీటితో నిండిపోతుంది. దీంతో మృతి చెందిన వారిని పూడ్చడానికి గుంత తీయాలన్నా కూడా అందులోకి వర్షపు నీరు చేరిపోవడంతో పూడ్చలేక ఇబ్బంది పడుతున్నారు. గ్రామములో ఆదివారం గ్రామంలో ఒక వ్యక్తి మృతి చెందితే వారిని పూడ్చడానికి గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొత్త కన్నలి సమీపంలోని ఎస్టీ కాలనీ వద్ద విశ్వ బ్రాహ్మణులకు సంబంధించిన స్మశానం పూర్తిగా వర్షపు నీటితో నిండిపోయి ఉంది. అధికారులు స్పందించి స్మశాన వాటికలను బాగు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేస్తే కలిగే నష్టాలను ప్రజలకు వివరించిన మాజీ ఎన్ డి సి సి బి చైర్మన్, రాష్ట్ర వైఎస్సార్సీపీ కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి

## ఈ ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే ప్రమాదం.

## సేకరించిన కోటి సంతకాలను గవర్నర్‌కు సమర్పించి, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్...





కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కామి రెడ్డి సత్యనారాయణ రెడ్డి..

**పెళ్లకూరు, పెన్ పవర్, నవంబర్ 4**

కూటమి ప్రభుత్వం కుట్రలో భాగంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ అధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నేడు పెన్నేపల్లి, తల్వాయిపాడు, కానూరు గ్రామలలో జరిగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కామి రెడ్డి సత్యనారాయణ రెడ్డి.. ఈ సందర్భంగా కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ,వైస్సార్సీపీ పార్టీ అధికారం ఉన్నపుడు ప్రజలకు ఇంటి వద్దకే సేవలు అందించడనికి వాలంటీర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేశారు.కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలు సచివాలయం చుట్టూ తిరిగి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు.ఈ కూటమి ప్రభుత్వం విద్య వైద్యాన్ని వ్యాపారం చేస్తు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటికరణ చేస్తూ పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారు అని అన్నారు. విధానాన్ని రద్దు చేసేందుకే కోటిసంతకాల సేకరణ చేస్తున్నాము అని,కేంద్రం ప్రభుత్వం,ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకూడదని చెప్పిందని అన్నారు. విధానాన్ని రద్దు చేసేంతవరకు,పార్టీలకు అతీతంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలి పిలుపునిచ్చారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయకూడదని గ్రామాలలో ప్రతి ఇంటికి తిరిగి మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు ఒబ్బు వెంకటరత్నం, జడ్పిటిసి న్నసం ప్రిస్కిల్లా, ఎంపీటీసీ సుధారాణి, యువజన విభాగ అధ్యక్షుడు సాగి జితేంద్ర, శ్రీపురం ముని రాజా, బండి బాలు, తల్వాయపాడు సర్పంచ్ వీర కుమార్, బాలసుబ్రమణ్యం, కిలారి జగన్, పెన్నేపల్లి సర్పంచ్ చక్రపాణి, ఆనంద్, వెంకమ రాజు, యువ నాయకుడు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# హోటల్లో ఆకస్మిక తనిఖీలు ఫుడ్ సేఫ్టీ అధికారి

## నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

## ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్







**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 4 :**

శ్రీకాళహస్తి సన్నిధి వీధి యందు ఉన్న హోటలను ఆకస్మిక తనిఖీ చేసినారు ముందున భాగంగా సుచీ సుబ్రతా పాటించని హోటల్లో యందు కఠిన చర్యలు తీసుకున్నారు గణేష్ భవనని హోటల్ తాత్కాలికముగా వ్యాపారం నిర్వహించుకోవడని తెలియజేసినారుత పాటించి, లైసెన్స్ పొందవలెనని నోటీసు జారీ చేసినారు, ప్రజలు మరియు భక్తులు యొక్క ఆరోగ్యం పట్ల శుచికరమైన ఆహారం అందించాలని తెలియజేశారు.

# మార్కెట్ యార్డ్ సెంటర్లో కోటి సంతకాల సేకరణ

**పెద్దదోర్నాల పెన్ పవర్ నవంబర్ 4**

ఎర్రగొండపాలెం శాసనసభ్యులు సూచన మేరకు మంగళవారం పట్టణంలో మార్కెట్ యార్డ్ సెంటర్.పెట్రోల్ బంక్. వడ్డే కాలనీలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా లో గడప గడప కి వెళ్లి సంతకాలు సేకరణలో పాల్గొన్న చల్లా వెంకట్ రెడ్డి,యెదుల పేరారెడ్డి,అరకల నాగేంద్రారెడ్డి, చల్లా నాగరాజు, అరకల నారాయణరెడ్డి, చల్లా దీపక్ రెడ్డి,వీర్ల రవి, చల్లా వీరనారాయణ మరియు వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు తరలివచ్చి కార్తీక మాస లక్ష దీపోత్సవాన్ని విజయవంతం చేయండి





**నెల్లూరు పెన్ పవర్ నవంబర్ 4.**

ఈ నెల 6, 7, 8 తేదీల్లో నగరంలోని విఆర్సీ మైదానంలో జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు కోరారు. ఈ మేరకు మంగళవారం వి ఆర్ సి మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఇప్పటివరకు 80 -85 శాతం పనులు పూర్తయ్యాయనీ, చివరిదశ పనులు మాత్రమే మిగిలాయన్నారు. యాగశాల, మెయిన్ స్టేజీ, నమూనా ఆలయాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని చెప్పారు. 5వ తేదీ కల్లా అన్ని పనులు పూర్తి చేసేలా లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు పనిచేస్తున్నారని చెప్పారు. కార్తీక మాసంలో వెలిగించే దీపాలు మన జీవితాల్లో చీకట్లను తొలగిస్తాయని, కార్తీక మాసం ఫలాలను ప్రజలందరికీ చేర్చాలి అన్న ఒక మంచి ఉద్దేశంతో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. భక్తులు మహాశివుడికి అభిషేకం చేసుకునేలా అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. భక్తులు ఒక ఆధ్యాత్మిక సంతృప్తితో ఇక్కడ కార్తీక దీపాలు వెలిగించి స్వామివార్లను దర్శనం చేసుకుని వెళ్లాలన్నదే తమ ఆకాంక్ష అని కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భగవంతుడి ఆశీస్సులు అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోడూరు కమలాకర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, బెజవాడ వంశీ రెడ్డి, వీరేంద్ర నాయుడు, కార్తీక మాస లక్ష దీపోత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులను ఆప్కాస్ లో చేర్చాలి

## మున్సిపల్ కార్యాలయం వద్ద సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ధర్నా.




**కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 4**

కావలి పట్టణంలో రోజువారీ పారిశుద్ధ పనులు చేస్తున్న కార్మికులను ఆప్కాస్ లో చేర్చుకోవాలని వారికి కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ మంగళవారం సి.ఐ టి.యు ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ కి అర్జీ ఇవ్వటం జరిగింది. ఈ ధర్నాలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాపూరు సునీల్ పాల్గొని మాట్లాడుతూ కావలి పట్టణంలో రోజువారి పారిశుద్ధ కార్మికులుగా సుమారు వందమంది వరకు పనులు చేస్తూ ఉన్నారు వీరిలో కొంతమంది 10 సంవత్సరాల నుండి మరి కొంతమంది 3,4, సంవత్సరాల నుండి పారిశుద్ధ పనులు చేస్తూ ఉన్నారని వీరికి నెల అంతా పనులు చేసిన 10,000 వేలకు మించి జీతాలు రావటం లేదని ఇది చాలా దుర్మార్గమైన విషయం అని కనీస వేతనాలు కార్మికులకు అమలు చేయాల్సి ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకుండా పనులు మాత్రం ఎక్కువ చేయిస్తున్నారని వీరికి ప్రభుత్వ సెలవులు కానీ, కార్మిక చట్టాలు కానీ అమలు చేయడం లేదని, వచ్చే అతి కొద్ది వేతనంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటూ జీవనం కొనసాగిస్తున్నారని అధికారులు కానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ వీరి గోడు పట్టించుకోవటం లేదని వీరికి యూనిఫామ్, సబ్బులు, కొబ్బరి నూనెలు, ఇతర వస్తువులు కూడా ఇవ్వకుండా సంబంధిత అధికారులు మరి అన్యాయంగా ఉన్నారని ఇది సరైన విధానం కాదని ఇప్పటికైనా కనీస వేతనాలు అమలు చేయాలని కార్మిక చట్టాలను అమలుపరచి ఈ కార్మికులందరినీ ఆప్కాసులోకి తీసుకోవాలని పని భద్రత కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు దశల వారి పోరాటానికి సిద్ధపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు పి తిరుపాలు, యూనియన్ నాయకులు జె బాబు, ఓ రమేష్ ,పి పోలయ్య, తురక సీనయ్య, జేమ్స్, మహిళా నాయకులు ఒంగోలు రాణి ,గద్దె రాగమ్మ ,నాగేంద్ర, తోపాటు సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య కార్మికులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు. ఎం సుబ్బయ్య





**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 4**

స్వాతంత్ర సమరయోధుడు గిరిజనుల ముద్దుబిడ్డ బీర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా మూడవరోజు మేలచ్చూరు గిరిజన కాలనీ నందు జయంతి ఉత్సవాల సభను తిరుపతి జిల్లా గిరిజన అధికారి బి రాజు సోము పెట్టడం జరిగినది. దీనికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఏం సుబ్బయ్య హాజరవడం జరిగినది. ఆయన గిరిజనులు ఉద్దేశించి గిరిజనులకు అన్ని సదుపాయాలు అన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగినది, 15వ తేదీ తిరుపతి గిరిజన భవన్ లో జరిగే బీర్సా ముండా జయంతి ఉత్సవాలకు అందరూ గిరిజనులు హాజరుకావాలని చెప్పడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు,దిశ నిర్దేశముతో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా గిరిజన అధికారి బి రాజు సోము మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య ఆధ్వర్యంలో గిరిజన రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో గ్రామ గిరిజనులు పాల్గొని జయప్రదం చేయడం జరిగినది.

# పెళ్లకూరు మండల పొలాల్లో దొంగలు పడ్డారు

## 53 మోటర్లు- స్టార్టర్లు దోచుకు వెళ్లారు



**పెళ్లకూరు,పెన్ పవర్, నవంబర్ 4**

పెళ్ళకూరు మండలంలో అన్నదాతలు వరి నాట్లకు సన్నద్ధమవుతు న్నారు. దుక్కి దున్నకాలు ముమ్మరంగా సాగిస్తున్నారు. అంతలోని రైతులు ఆదమరిచిన వేళ అదును చూసి మండలంలోని నెలబల్లి, భీమవరం గ్రామ పొలాల్లో దొంగలు పడ్డారు. ఆ రెండు గ్రామాలు53 వ్యవసాయ మోటర్లు, స్టార్టర్లు, సర్వీస్ వైర్లను దోచుకు వెళ్లడంతో రైతులంతా లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. నేడో రేపో, వారి నాట్లు ప్రారంభించాల్సిన సమయంలో నీటి సరఫరా అందించే మోటర్లు దొంగలు పడి దొంగలించకపోవడంతో ఏమి చేయాలో తెలియక సందిగ్ధంలో పడ్డారు. భారీ స్థాయిలో మోటర్లు దొంగతనానికి గురికావడం ఏమిటని చర్చించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని అన్నదాతలు వాపోతున్నారు. వేల రూపాయలు అప్పులు చేసి మోటర్లు కొనుగోలు చేసే పరిస్థితి లేదని, పోలీసు అధికారులు న్యాయం చేసి అపహరణకు గురైన మోటార్లను తిరిగి పొందేందుకు పోలీసు అధికారులు సహకరించాలని కోరుతున్నారు. రైతులంతా పెళ్లకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేస్తున్నారు. ఎస్సై నాగరాజు రైతులకు న్యాయం చేస్తామని, దొంగలను త్వరలోనే పట్టుకుంటామని కూడా హామీ ఇచ్చారు.

# స్వర్ణముఖి ఆయకట్టుడైరెక్టర్ మరుపూరు మస్తాన్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం...



**నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 4**

పెళ్లకూరు మండలం చెంబేడు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు,స్వర్ణముఖి ఆయుకట్టు డైరెక్టర్ మరుపూరు మస్తాన్ రెడ్డిని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పరామర్శించారు.ఇటీవల మస్తాన్ రెడ్డి అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకొని చెంబెడులోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న నెలవల సుబ్రహ్మణ్యం చెంబెడు లోని మస్తాన్ రెడ్డి ఇంటికెళ్లి ఆయనను పరామర్శించి,ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మస్తాన్ రెడ్డి పూర్తి ఆరోగ్యంగా కోరుకునే ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున్ రెడ్డి,వేలూరు రమణయ్య,నాగార్జున,సుందర రామిరెడ్డి,కాంద్ర రమణయ్య గుంటపూడి రమణయ్య, రఘురామయ్య,పెళ్లకూరు శ్రీనివాసులు,మల్లు ప్రసాద్,గడ్డం పోల్ రెడ్డి,మల్లు కృష్ణయ్య,వేలూరు రమేష్ రెడ్డి,కొప్పల తిరుమల, దక్కిలి సుమన్,చింతపూడి ఉపసర్పంచ్ పరుశురామ్,మేక పిల్ల రవి,చిల్లకూరు పి ఏ సీ ఎస్ డైరెక్టర్ పెళ్ళకూరు గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# జడ్పీ హైస్కూల్లో డివిజన్ స్థాయి పోటీలు.

## ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ డి.ఇ.ఓ.



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ ) నవంబర్ 4**

నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సంబంధించి కావలి పట్టణంలోని జడ్పీ బాయ్స్ హై స్కూల్లో మంగళవారం డివిజన్ స్థాయి కాంపిటీషన్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఇఓ హరిప్రసాద్, తో పాటు మండల విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య , సిహెచ్ వెంకటసుబ్బయ్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో జరుగు కాంపిటీషన్ పోటీలకు సంబంధించి ఈరోజు జెడ్పి బాయ్స్ హై స్కూల్ లో డివిజన్ స్థాయి కాంపిటీషన్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో భాగంగా వ్యాసరచన, క్విజ్ , స్పీచెస్, పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన ఒకటి, రెండు, మూడు,విజేతలకు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు.

# అందరి విశ్వాసాలను గౌరవించేది హిందుత్వమే.
# భారతదేశంలో పుట్టినందుకు గర్వించాలి...









***ఆధ్యాత్మిక చింతనతో ఉత్తమమైన జీవనం లభిస్తుంది.***

***సంఘటిత శక్తితో హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలి.***

***అభయహిందూసేన వ్యవస్థాపకులు శ్రీ మాన్ రాధామనోహర్ దాస్.***

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 4**

భారతదేశంలో హిందువుల జీవన విధానం ప్రపంచంలోనే అత్యున్నతమైన జీవన విధానమని అభయ హిందూ సేన వ్యవస్థాపకులు శ్రీ మాన్ రాధామనోహర్ దాస్ అన్నారు. సోమవారం రాత్రి గిద్దలూరు పట్టణంలో జరిగిన కోటి దీపోత్సవం కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో పుట్టినందుకు మనం గర్వించాలని , శ్రీరాముడు,శ్రీ కృష్ణుడు, వేంకటేశ్వర స్వామి, ఈశ్వరుడు, హనుమంతుడు, స్వామి అయ్యప్ప తమకు ఇష్టమొచ్చిన దైవాన్ని పూజించుకునే స్వేచ్ఛ హిందూ ధర్మంలోనే ఉందని, ఒకరి విశ్వాసాలను ఒకరు గౌరవించుకుంటారని పేర్కొన్నారు . హిందూ ధర్మాన్ని విచ్చిన్నం చేసేందుకు విదేశీ మతాలు హిందువులను ప్రలోభాలకు గురిచేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ లో మతమార్పిడులను ప్రోత్సాహించే విధంగా ప్రభుత్వాలు ప్రయత్నించడం, వారికి ఆర్థికంగా ప్రోత్సాహమివ్వడాన్ని తీవ్ర విమర్శించారు. హిందూ ధర్మం లోని ఉన్నత విలువలు, ఆచార వ్యవహారాలు పాటించడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని, కుటుంబాలలో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. మనిషిగా పుట్టడం పూర్వజన్మ సుకృతమని, భారతదేశంలో పుట్టినందుకు గర్వించాలని అన్నారు. ధర్మానికి హాని కలుగుతుంటే చూస్తూ ఊరుకోవడం క్షాత్రమనిపించుకోదన్నారు. సంఘటితంగా హిందూ ధర్మాన్ని, దేవాలయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సైనికులను గౌరవించడం, రైతాంగానికి సహకరించడం, అనాథలకు, వృద్దులకు సేవ చేయడం, గోసంరక్షణ, దేవాలయాలకు వెళ్ళడం వంటి అలవాటు చేసుకోవడం ద్వారా సమాజం వికసిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ దేశాన్ని ప్రేమించడం, ధర్మాన్ని ఆచరించడం లక్ష్యంగా మార్చుకోవాలని హితవుపలికారు. కార్తీక మాసంలో కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా మోక్షం లభిస్తుందన్నారు . కష్ఠపడి గడించిన సంపాదనలో ధర్మం కోసం వెచ్చించడం అభినందనీయమని నిర్వాహకులు పి.బాలకృష్ణారెడ్డిని,వారి కుటుంబ సభ్యులను, మిత్రులను అభినందించారు. కోటి దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా అయ్యప్పస్వామి పడిపూజ కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ఎం.అశోక్ రెడ్డి సోదరుడు ఎం.కృష్ణకిషోర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు , తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి, దేవాలయాల కమిటీ చేరెడ్డి ఎర్రారెడ్డి సూరే కృష్ణా రావు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పొదిలిలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన వసంత లక్ష్మి



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 4**

పొదిలిలో మంగళవారం నాడు ముఖ్యమంత్రి సహాయనిధి నగదు చెక్కులను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి పంపిణీ చేశారు. స్థానిక సబ్ స్టేషన్ రోడ్డులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో జరిగిన టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటిన సన్ షైన్ విద్యార్థులు





**పొది లి, పెన్ పవర్, నవంబర్ 4**

పొదిలి లో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీల్లో స్థానిక సన్ షైన్ ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు. మంగళవారం నాడు జరిగిన ఈ పోటీల్లో సన్ షైన్ స్కూల్ కు చెందిన విద్యార్థులు కే హిమ మౌళి, సిహెచ్, శ్రుంజాయ్, కళ్ళం మహీంద్రా రెడ్డి మొదటి స్థానంలో నిలిచారు. అలాగే జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సంపాదించారు. టాలెంట్ టెస్ట్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సన్ షైన్ పాఠశాల డైరెక్టర్లు సూ రా వెంకటేశ్వరరెడ్డి, సూరా పద్మ, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## రేగుమానిపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం






**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 4**

కొనకనమిట్ల మండలంలోని రేగుమానిపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కంది పంటలో వేరు కుళ్ళు వచ్చే అవకాశం ఉందని,కందిపంటను రక్షించడానికి బ్లైటాక్స్ మందును లీటర్ నీటికి 3 గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేస్తే వేరు కుళ్ళు సమస్యను నివారించవచ్చని రైతులకు సూచించారు.అలాగే మినుము,అలసంద పంటలలో ఎకరానికి 13:0:45 ఎరువును కిలో చొప్పున,చీలామిన్ మరియు ఐరన్ 100 గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.అదనంగా తెల్ల దోమల నివారణకు డయమెథోయేట్ (250 గ్రాములు),తామర పురుగు నివారణకు థయోమెక్సిమి (80 గ్రాములు),ఆకుమచ్చ తెగులుకు హైక్సా కొనాజో (400 గ్రాములు) పిచికారీ చేయడం ద్వారా చీడపీడల నియంత్రణ సాధ్యమవుతుందని వివరించారు.అనంతరం రైతు సేవా కేంద్రాల్లోని వ్యవసాయ శాఖ సిబ్బందికి మంత్రా డివైస్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## నేత్రపురి శ్రీరామసేవక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీలు ప్లేట్లు, నోట్ పుస్తకాలు పంపిణీ

### దాతలకు సన్మానం చేసిన పాఠశాల బృందం.





**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 04:**

మండలంలోని తెట్టు గ్రామంలో ఉన్న హైస్కూల్లో విద్యార్థులకు గుడ్లూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరా మాల్యాద్రి 25 స్టీల్ ప్లేట్లు మరియు రెండు స్టీల్ జగ్గులు అందించారు. విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో ప్లేట్లు లేక ఇబ్బంది పడుతున్నారని తెట్టు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చిట్యాల చిన్నయ్య కోరికమేరకు అమరా మాల్యాద్రి సహృదయంతో స్పందించి ఈ మంచి కార్యక్రమానికి సహకరించారు. అదేవిధంగా సనాతన ఫౌండేషన్, విజయవాడ వారి సహకారంతో నేత్రపురి శ్రీరామసేవక్ సభ్యులు ఇన్నమూరి ప్రమీల సుధాకర్ మరియు ఎయిర్టెల్ చిన్నా లు ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఉన్న సుమారుగా 80 విద్యార్థులకు నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా నేత్రపురి శ్రీరామసేవక్ సభ్యులు ఎయిర్టెల్ చిన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా భోజనాన్ని అలాగే ఉచితంగా పుస్తకాలను, స్కూల్ యూనిఫామ్ ను మరియు తల్లికి వందనం పథకం ద్వారా ఇతర అవసరాల కోసం రూ 14000/- సహాయం చేస్తుందని విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ప్రయోజకులై జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమ అనంతరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య, అధ్యాపకులు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమరా మాల్యాద్రి కి, నేత్రపురి శ్రీరామ సేవకులు ఇన్నమూరి ప్రమీల సుధాకర్, ఎయిర్టెల్ చిన్నాలకు పూలమాలలు వేసి, శాలువులతో సత్కరించారు. తదుపరి స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ అధ్యాప బృందం, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాలు పరిశీలన

### ఏవో షేక్ .మహమ్మద్





**పెన్ పవర్ ,కంభం నవంబర్ 4**

తుఫాన్ అనంతరం వరి పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహమ్మద్ పరిశీలించారు. కంభం మండలంలోని ఎల్ కోట లింగోజి పల్లె లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వరి పొలాలను పరిశీలించి వరి పొట్ట దశ లో ఉంది కావున ఎకరానికి 30 కె జీల యూరియా,15 కేజీల పొటాష్ ఎరువులను వేయాలని రైతులకు సూచించారు. వర్షాలు తగ్గినవి కావున మెడవిరుపు, మానిపండు తెగులు ఆశించకుండా కార్బెండిజం 200 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలనీ తెలిపారు. అనంతరం రైతులకు సబ్సిడీ శనగ విత్తనములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువు రైతులు పాల్గొన్నారు.

# ముక్తి పథం భాగవతం

### భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు.. ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ఎం వి ఎస్ శాస్త్రి

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 04**

భాగవతాన్ని నియమ నిష్ఠలతో పారాయణ చేయడంతోపాటు భాగవత కథలను విన్నా చదివినా అనంతమైన పుణ్యఫలం లభిస్తుందని పాపాలు నశిస్తాయని, మోక్షం కూడా ప్రాప్తిస్తుందని భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు మాజేటి వెంకట సుబ్బయ్య శాస్త్రి పేర్కొన్నారు. తిరుమల అల్లుతిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం సాయంత్రం కొత్తపట్నం మండలం అల్లూరులోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లీశ్వర స్వామి వారి ఆలయంలో ఏర్పాటైన కార్తీక మాస ప్రవచన సప్తాహ కార్యక్రమంలో ఎం వి ఎస్ శాస్త్రి పాల్గొని భాగవతం.. భక్తి అనే అంశం పై ప్రసంగించారు. వేదవ్యాస మహర్షి సంస్కృతంలో రచించిన భాగవత పురాణాన్ని సహజ కవిగా పేరొందిన పోతన తెలుగులో రచించి శాశ్వత కీర్తిని సాధించుకున్నాడని పేర్కొన్నారు. భక్తి జ్ఞాన వైరాగ్య తత్వ మోక్షమనే అయిదింటి సమాహారమే భాగవతమని వెల్లడించారు. ప్రహ్లాద చరిత్ర వామన చరిత్ర గజేంద్రమోక్షం వంటి ప్రసిద్ధ గాథలను శాస్త్రి వివరించారు. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకాశం జిల్లా శాఖ ప్రోగ్రాం అసిస్టెంట్ రావినూతల రామ కృష్ణ..విశ్వ కళా భారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ, మల్లీశ్వర స్వామి, ఆలయ ధర్మకర్తలు జెట్టి పట్టాభి రామిరెడ్డి, గౌరీకుమారి, జెట్టి హరిశ్చంద్రారెడ్డి, రమాదేవి తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. శివ సహస్రనామ పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణ, భజన సంకీర్తనల ఆలాపన కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు భక్తులకు తీర్థప్రసాదాలను అంద చేశారు. కార్తీకమాస ప్రత్యేక ప్రవచన కార్యక్రమాలలో భాగంగా బుధ వారం సాయంత్రం ఏడు గంటలకు ఆరోగ్య రక్ష- కార్తీకం అనే అంశంపై ఎం వి ఎస్ శాస్త్రిచే ప్రసంగ కార్యక్రమం జరుగుతుందని , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు కోరారు.





